


# కరపత్రం

SINCE 2014

మంగళవారం జూలై 29 2025 సంపుటి :0 సంచిక :284 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

## కెసిఆర్ పాలనలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం

గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్క



2లో▸

## స్వప్రయోజనాలకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

సిట్ ముందుకు హాజరైన ప్రవీణ్ కుమార్

బిఆర్ఎస్‌పై ఆరోపణల్లో యూటర్న్



2లో▸

# ఆగస్ట్ 6న ఢిల్లీకి సీఎం బృందం.

## . 'బీసీ బిల్లు'పై ధర్నా!



హైదరాబాద్: వచ్చే నెల(ఆగస్టు) ఆరో తేదీన సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఢిల్లీకి పయనం కానుంది. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం వైఖరి ఏమిటో తేల్చుకోవడానికి సిద్ధమైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కల్పించేందుకు గాను బీసీ బిల్లును తీసుకొచ్చింది. దీనికి కేంద్ర ఆమోద ముద్ర కావాలి. ఈ క్రమంలోనే ఆ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది.

42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని తెలంగాణ కేబినెట్ భేటీలో నిర్ణయించారు. ఈ రోజు(సోమవారం. జూలై 28) జరిగిన కేబినెట్ భేటీలో బీసీ బిల్లు అంశానికి సంబంధించి ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. సీఎంతో పాటు మంత్రులు ,ఎమ్మెల్యే లు ,ఎంపీలు ఢిల్లీ వెళ్లి బీసీ బిల్లుపై డిమాండ్ చేయనున్నారు. తెలంగాణ కేబినెట్ భేటీ అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ' ' ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50 శాతం క్యాప్ ఎప్పుడో ఎత్తేసారు. ఆర్ కృష్ణయ్య మౌనం వీడాలి... మాతో కలసి రావాలి. ఇండీ కూటమి పార్టీలతో కలసి పోరాటం చేస్తాం. రిజర్వేషన్ల కోసం సామ ధాన దండన ఉపయోగిస్తాం. బీజేపీ పాలిత రాష్ట్రాలలో బీసీ రిజర్వేషన్లలో ఉన్న ముస్లింలను ఎందుకు తొలగించడం లేదు. అక్కడ తొలగించి మమ్మల్ని అడగాలి. బీసీకి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వని బీజేపీకి మమ్మల్ని విమర్శించే హక్కు లేదు' అని మండిపడ్డారు.

## హైదరాబాద్ - విజయవాడ రూట్ బస్సుల్లో టికెట్ల ధరపై ఆర్టీసీ భారీ ఆఫర్!



హైదరాబాద్-విజయవాడ రూట్‌లో రాకపోకలు సాగించేవారికి తెలంగాణ ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆయా బస్సుల్లో టికెట్ ధరలపై భారీ తగ్గింపును ప్రకటించింది. కనీసం 16శాతం నుంచి గరిష్ఠంగా 30శాతం వరకు టికెట్ ధరల్లో ప్రత్యేక ఆఫర్ ఇస్తున్నట్లు తెలుపుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. దీని ప్రకారం.. గరుడ ప్లస్ బస్సుల్లో టికెట్ ధరపై 30శాతం, ఈ-గరుడ బస్సుల్లో 26శాతం ప్రత్యేక ఆఫర్ ఇవ్వనుంది. అలాగే, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఏసీ బస్సుల్లో 20శాతం, రాజధాని, లహరి ఏసీ బస్సుల్లో టికెట్లపై 16శాతం మేర తగ్గిస్తున్నట్లు పేర్కొంది. ఈ రాయితీలు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బుకింగ్‌లకు వర్తించనున్నాయి. ఈ టికెట్లను తమ అధికారిక వెబ్‌సైట్ http://tgsrtcbus.in ద్వారా బుక్ చేసుకోవచ్చని సూచించింది.

2లో▸

## సీఎం వద్దే విద్యాశాఖ ఉన్నా అలాంటి ఘటనలు జరగడమేంటి?

: ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



2లో▸

## బీసీలకు 42% రిజర్వేషన్లు కోరేవారు మాతో దిల్లీకి రావాలి: పొన్నం



హైదరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు భాజపా నేతలు శాసనసభలో ఆమోదం తెలిపి.. దిల్లీలో అడ్డుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో రాష్ట్రపతి అపాయింట్ కోరామని చెప్పారు. వరసగా మూడురోజులపాటు రాష్ట్రపతిని కలిసి వినతిపత్రాలు ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించామని పొన్నం తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరేవారంతా తమతో కలిసి దిల్లీకి రావాలని పిలుపునిచ్చారు."గతంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండేవి. గత ప్రభుత్వం వాటిని తగ్గించింది. రిజర్వేషన్ల పెంపు బిల్లును మేం మార్చి 30న రాష్ట్రపతికి పంపించాం. 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం కోటా దాటిపోయింది. ఈడబ్ల్యూఎస్‌కు అడ్డురాని 50శాతం కోటా బీసీల విషయంలో మాత్రమే ఎందుకు అడ్డువస్తుంది? బీసీ రిజర్వేషన్ల సాధనలో అన్ని పార్టీలు కలిసి రావాలని కోరుతున్నాం. సామదానభేదదండోపాయాలు అన్నట్లుగా అన్ని రకాలుగా పోరాడుతాం"అని మంత్రి పొన్నం తెలిపారు.



# సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

- »కోటి పరిహారంప్రకటించినా బాధితులకు దక్కలేదు
- »కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌కు హరాష్ నిరసన

సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటు-ంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా



2లో▸

- »ఇప్పటి వరకూ ఖండించని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- »జూబ్లీహిల్స్ సెగ్మెంట్‌లో ప్రభావితం చేసే సామాజిక వర్గం
- »కమ్మోళ్లు వద్దనుకొనే తుమ్మలను వదిలించుకున్నామని కేటీఆర్ చెప్పారన్న అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్
- »బిఆర్ఎస్ టికెట్ కమ్మ వాళ్లకే వస్తుందన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు
- »ఓడిపోయిన తుమ్మలను ఎమ్మెల్సీని చేసి మంత్రి పదవి ఇచ్చారన్న నల్లమోతు
- »సీసీ ఫుటేజీ బయటపెట్టాలన్న కాంగ్రెస్ నేత కుసుమ కుమార్, బిఆర్ఎస్ నేత నల్లమోతు




హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కమ్మ సామాజిక వర్గం అంశం హాట్ టాపిక్ గా మారింది. బీజేపీకి చెందిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కమ్మ సామాజికవర్గం సర్కిళ్లలో చర్చనీయాంశంగా మారాయి. సీఎం రమేశ్ ఇటీవల విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడుతూ.. కవిత సహా తమపై విచారణలు ఆపేస్తే బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేస్తామంటూ తమ వద్దకు వచ్చారని చెప్పారు. ఇందుకు సంబంధించిన సీసీ ఫుటేజీ కూడా తమ వద్ద ఉందని అన్నారు.

2లో▸

# సంపాదకీయం

## నవీన జాను తెనుగు కవి

ప్రపంచీకరణ పెను దుమారం నుంచి కాపాడుకునే రక్షణ కవచాలు దేశీ రచనలు. దేశీయతలో భాగమైన జాను తెనుగుదనం జాతికి జవమూ జీవమూ. దేశీ కవిత్వం దేశీ రక్తమాంసాలతో నిర్మాణమవుతుంది. సామాన్యంగా ఉంటూ నైసర్గిక స్వభావంతో అలరారుతుంది. వస్తువులో రూపంలో భావంలో ప్రకటనలో స్థల కాలాలను ప్రతిబింబిస్తుంది. 'ఎవరిబిడ్డ! ఇది' అంటే, 'ఇది తెలుగువాడి బిడ్డ' అని గర్వంగా చెప్పుకునేటట్టుగా ఉంటుంది. ఈ బాటలో తెలుగు సాహిత్యంలో పాల్కురికి బాటకు ఆధునిక కొనసాగింపు అన్నవరం దేవేందర్.ప్రాచీనకాలంలో "జాను తెనుగు విశేషము ప్రసన్నతకు" అన్న మాటలకూ, "సరళముగాగ భావములు జాను తెనుగున ఇంపు పెంపుతో" అన్న భావనకూ అక్షర సాక్ష్యం నేటి అన్నవరం దేవేందర్ కవిత్వం. దేవేందర్ ఎనభయ్యవ దశకంలో 'జీవగడ్డ', 'ప్రతిపక్షం', 'అన్న', 'ఆంధ్ర జ్యోతి' మొదలైన పత్రికల్లో తెలంగాణ నుడికారంతో ప్రత్యేక శీర్షికలు నిర్వహించాడు. అప్పటి కల్లోల తెలంగాణ విప్లవ అలజడులను అధ్యయనం చేశాడు. తన ప్రాంతమైన హుస్నాబాద్ సాయుధ పోరాట కాలపు మొదటి ఎన్‌కౌంటర్‌కు, ఆసియాలోనే అతిపెద్ద స్తూప నిర్మాణానికి నిలువెత్తు సాక్ష్యం. తొంభయ్యవ దశకంలోనే ప్రాంతీయ ఆధిపత్యపు అణచివేత తీవ్రమైంది. అస్తిత్వ ఉద్యమాలు, ప్రపంచీకరణ ప్రభావాలు పురుడుపోసుకున్నాయి. హుస్నాబాద్‌లో రిక్కల సహదేవరెడ్డి మొదలైన వారితో కలిసి 1986లో 'నూతన సాహితి' స్థాపకులలో దేవేందర్ ఒకడుగా ఉన్నాడు. 'సిమాంట' పేరుతో ప్రాంతీయ కవితా సంకలనం వెలువరించాడు. 1993లో దళిత బహుజన సోయితో మొదలైన 'దళిత రచయితలు కవులు మేధావుల ఐక్య వేదిక' (దరకమే) కార్యశాల నిర్వహణలో పాలుపంచుకున్నాడు. ఈ స్థల కాలాల మీదుగా అన్నవరం దేవేందర్ విప్లవ భావజాలం, ప్రాంతీయ భాషా సంస్కృతుల పట్ల మమకారం, దళిత బహుజన అస్తిత్వ ప్రకటన, ప్రపంచీకరణ వ్యతిరేక దృక్పథంతో 'తొవ్వ', 'నడక' సంపుటాలతో కవిగా బయలుదేరాడు. ప్రపంచీకరణతో కుదేలైన పల్లెల ముఖచిత్రాన్ని 'మంకమ్మ తోట లేబర్ అడ్డా'గా ముద్రించాడు. 'బుడ్డ పర్కలు' నానీల సంపుటిలో కుల మత ఆధిపత్య దురహంకారాల మీద నిప్పు కణికలు విసిరాడు. 2001లో పురుడు పోసుకున్న 'తెలంగాణ రచయితల వేదిక' వ్యవస్థాపక సభ్యుడిగా ఉండి, ఆ వేదిక నుంచి వెలువడిన త్రైమాసిక పత్రిక 'సోయి'లో విస్తృతంగా భావజాల వ్యాప్తికి పాదులు వేశాడు. 'బొడ్డుమల్లె చెట్టు', 'పొద్దు పొడుపు', 'పొక్కిలి వాకిళ్ళ పులకరింత' పుస్తకాల్లో తెలంగాణోద్యమ చైతన్యాన్ని కవితా ప్రవాహం చేశాడు. నాటి నుండి నేటి వరకు నాలుగు దశాబ్దాలుగా విరామం లేకుండా కవిత్వం రాస్తున్నాడు.అన్నవరం కవిత్వం భాషలో భావంలో ఈ కాలపు కవులందరికన్నా భిన్నమైనది. అది వర్తమాన చరిత్రను, తెలంగాణ సాంస్కృతికతను ప్రజల భాషలో ప్రకటిస్తుంది. జాతీయత దేశీయత అతని నుడికారంలో వ్యక్తమవుతుంది. సాధారణంగా వచన రచనల్లోనే సామెతలు, జాతీయాలు, పలుకుబడులు, కాకువు వంటి వాటిని ఎక్కువగా ప్రయోగిస్తుంటారు. అన్నవరం కవిత్వంలో అచ్చమైన దేశీయతా జాను తెనుగు లక్షణాలను పుణికిపుచ్చుకున్న జీవద్భాషా పరిమళాలు వీస్తాయి. వస్తువు విషయంలో స్థానీయతకు ప్రాధాన్యతను ఇచ్చినా ఇతర అంశాలను కవిత్వం చేసేటప్పుడు దాన్ని కూడా స్థానిక వేషభాషలతో రాణింపజేస్తాడు. భావ స్ఫూర్తి కోసం వినూత్న పదబంధాలను రూపొందించడం పాఠకుడిని ఆశ్చర్య చకితుణ్ణి చేస్తుంది. నిత్య జీవితంలో దర్శించే సామాన్య వస్తువులను ఒక జెన్ తాత్వికునిలా కొత్తగా పరిచయం చేస్తాడు అన్నవరం. జీవితంలోని వివిధ సందర్భాల్లోని సున్నిత భావ స్పందనలను కవిత్వంలోకి తీసుకువచ్చి తన కవితా ప్రయాణాన్ని కొత్త దారుల్లో నడిపిస్తాడు. అలంకరణ సామాగ్రి అంతా పల్లె నేపథ్యం నుంచి దృశ్యమానం చేస్తుంది.

**"కళాత్మకంగా కుండను వానినట్లు**
**నాణ్యతగా చెప్పును ముడిచినట్టు**
**అందమైన చీరను నేసినట్టు**

నేను కవిత్వాన్ని పదిలంగా అల్లుతాను" %-% అంటూ ఉత్పత్తి కులాల సృజన మూలమే తన కవితకు ఆయువుపట్టని స్పష్టంగా ప్రకటించాడు. "ఎల్లలు ఎన్ని దాటినా, నా మట్టి వాసనే నాకు పులకరింత, నా ప్రాదేశికత ముందు, ప్రపంచీకరణ గుడ్డ పేలిక, విస్తరిస్తున్న విశ్వీకరణకు, ప్రాంతీయాత్మే ప్రతిఘటన" అన్నప్పుడు అన్నవరం కవితలోని సూటిదనం మనల్ని ఆకట్టుకుంటుంది. "కోల్గేట్ యాప పుల్లను నమిలి మింగింది, రెక్సోనా గట్టి పిండిని ఎండగట్టింది, విమ్ బార్‌తో తౌడు కొట్టుకపోయింది, క్లినిక్ ప్లస్‌ల కుంకుడు కాయ మునిగింది" అన్న పాదాలలో ప్రపంచీకరణ ప్రభావాన్ని ప్రాంతీయ క్రియా పదాలతో స్పష్ట పరచడం అన్నవరం సరళాభివ్యక్తికి మచ్చు తునక. ప్రపంచీకరణతో పట్నం బాట పట్టిన రైతు కూలీల దీన స్థితిని "మంకమ్మ తోట లేబర్ అడ్డా మీద, బక్క చిక్కిన దేహాలన్నీ, లొట్టబోయిన కండ్లతో చూస్తున్నాయి" అన్న దృశ్యంతో కరుణ రసాత్మకంగా మనస్సులో ముద్రించాడు. "దొడ్డు దొడ్డు నిఘంటువులు ఓరకు పెట్టి, ప్రబంధాలన్నీ కాసేపు తనబ్బిల దాసుకోంఢ్రి, ఏరుకోంఢ్రి ఏరుకోంఢ్రి, నిఘంటువుల కెక్కని నిఖార్సయిన పదాలు, తేట తేట పదాలు సామెతల సౌరభాలు" అని ఒక పల్లెటూరి గొంతుతో పలకడం అన్నవరం కవిత ప్రత్యేకత. పదాలను పునరావృత్తి చేసి దీప్తిమంతం చేయడం, మనస్సులో స్థిరమయ్యేట్టు చెయ్యడం అన్నవరం కవిత్వంలో కనిపిస్తుంది.అన్నవరం కవిత్వమంతా ఊరును కేంద్రంగా చేసుకొని ప్రపంచాన్ని దర్శింపజేసే రీతిలో ఉంటుంది. "ఇల్లు వాకిలే కాదు, మా ఊరంటే సుత, నాకు పెయ్యంత పులకరింత, బడి, బాయి, ఎద్దూ ఎవుసం, వాగులు వాడలు, నన్ను నన్నుగా తీర్చిదిద్దిన శిల్ప రహస్యాలు" అని తన కవితా శిల్పం ఊరి నుంచి తీసుకున్నదేననే విషయాన్ని గుర్తు చేస్తాడు. అన్నవరం పుస్తకాల పేర్లు, కవితల శీర్షికలు జాను తెనుగుతనంతో శోభిస్తాయి. 'మంకమ్మ తోట లేబర్ అడ్డా', 'బుడ్డపర్కలు', 'పొద్దు పొడుపు', 'పొక్కిలి వాకిళ్ల పులకరింత', 'వరి గొలుసులు', 'గవాయి', 'ఊరి దస్తూరి' వంటి పుస్తకాల పేర్లు దీనికి నిదర్శనం. 'బీమారి', 'ఇగం', 'ఎటమటం', 'నీల్గుడు', 'పెయ్యికాక', 'బుదుర కిచ్చు', 'పంచగజ్జ పలారం', 'అగిర్త', 'సొక్కం', 'జిట్టికండ్లు', 'సడక్', 'దస్కత్' వంటి ఎన్నెన్నో జాను పదాలు కవితా శీర్షికలై అలరిస్తాయి. జాను పదకల్పన అన్నవరంకు అల్కటి ముచ్చట. వీటిలో ఆధునిక పదజాలాన్ని కూడా వాడు కోవడం, ఆడుకోవడం కనిపిస్తుంది. ఉదాహరణకు: 'అమెరికావురం', 'ఇడుపుల మాయ', 'పైస మొలక', 'పుస్తక వికసన', 'జియో సాలెగూడు', 'నెట్టురోగం', 'సెల్ గిచ్చుడు', 'వయసహంకారం', 'భయోమయం', 'ఎర్ర సెజ్'... వంటి వందలాది పదబంధాలు అన్నవరం సృజనాత్మక అభివ్యక్తిని సౌందర్యమయం, కళామయం చేస్తాయి. అన్నవరం కవిత్వ రూపంలో ఏ వస్తువునైనా తెలంగాణీకరించే ప్రత్యేకత ఉంది. తెలంగాణ నుడికారాన్ని నేర్పుగా వాడే శక్తి ఉంది. ఆధునిక నాగరిక భాషను తెలంగాణ నుడికారంలోకి తర్జుమా చేయగలిగే నైపుణ్యం ఉంది. కొత్త పదాలను, సమాసాలను పరికల్పన చేసే బహుముఖీన ప్రతిభ ఉంది. సందర్భోచితంగా భావ చిత్రాలు, మానవీకరణ, వ్యంగ్య భాష ద్వారా కవిత్వాన్ని దృశ్యీకరించే సొబగు ఉంది. ఆధునిక తెలుగు కవిత్వంలో అన్నవరం జాను తెనుగు కవిత్వానికి ప్రతినిధి అనడం సముచితమే.

# బీఆర్ఎస్‌లో 'కమ్మ పంచాది'..

## సీఎం రమేశ్ వ్యాఖ్యలతో డ్యామేజ్.. ఖండించని కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

అదే తరుణంలో కమ్మోళ్లు చంద్రబాబు వైపు, రెడ్లు రేవంత్ రెడ్డి వైపు చూశారని చెప్పినట్టు తెలిపారు. కమ్మోళ్లు వద్దనుకొనే తుమ్మలను వదిలించుకున్నామని తనతో కేటీఆర్ చెప్పారంటూ సీఎం రమేశ్ తెలిపారు. జూబ్లీహిల్స్ లో ప్రభావితం చేసే ఓటర్లలో కమ్మవారుంటారు. ఈ తరుణంలో కమ్మోళ్ల ఓట్ల అంశం చర్చకు రావడం, కేటీఆర్ కమ్మోళ్లను వదిలించుకుంటున్నామని చెప్పారనటం హాట్ టాపిక్ గా మారింది.

బీఆర్ఎస్ మెర్జర్ విషయాన్ని ఖండించిన కేటీఆర్.. కమ్మోళ్లను తానలా అనలేదని ఎందుకు చెప్పడం లేదని కమ్మ గ్రూప్ ఫెడరేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నేత కుసుమ కుమార్ ప్రశ్నిస్తున్నారు. కేటీఆర్ కమ్మ సామాజిక వర్గంపై చేసిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ బయట పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. సీసీ ఫుటేజీ ఉందని చెప్తున్న సీఎం రమేశ్.. దానిని ఎందుకు బహిర్గం చేయడం లేదంటున్నారు. తమ సామాజిక వర్గంపై అనవసర ఆరోపణలు చేసిన కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ లో తమ సామాజిక వర్గం తక్కువ లేదని, త్వరలో జరగబోయే జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో సత్తా చూపిస్తామంటూ సవాల్ విసురుతున్నారు. పరోక్షంగానైనా బీ ఆర్ ఎస్ విలీనంను ఖండించిన కేటీఆర్.. తమ సామాజిక వర్గంపై మాట్లాడిన మాటలపై ఎందుకు ఖండించలేదంటున్నారు.

**కమ్మ సామాజికవర్గానికే టికెట్**

జూబ్లీహిల్స్ టికెట్ కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతకే బీఆర్ఎస్ కేటాయిస్తుందని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చెప్పారు. ఎన్టీఆర్ తర్వాత కేసీఆర్ హయాంలోనే కమ్మ సామాజిక వర్గానికి ప్రాధాన్యం దక్కిందంటున్నారు. కేసీఆర్ మాదాపూర్ లో ఐదు ఎకరాలు కమ్మ సంఘం భవనం కోసం కేటాయించారని, తుమ్మల, పువ్వాడ కు మంత్రి పదవులు ఇచ్చారని చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావు ఓడిపోతే ఎమ్మెల్సీని చేసి మంత్రిపదవిని ఇచ్చారని చెప్పారు.

నామా నాగేశ్వరరావును లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా పెట్టారని అంటున్నారు. తాతా మధుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారని, అదే విధంగా కొండ బాల కోటేశ్వర్ రావుకు ఏడేండ్ల పాటు కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం ఇచ్చారు. కేటీఆర్ కమ్మ సామాజికవర్గం గురించి మాట్లాడారని అనకాపల్లి సీఎం రమేష్ నిరాధర ఆరోపణలు చేశారని, సీసీ ఫుటేజీ ఉంటే వెంటనే బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

## కెసిఆర్ పాలనలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం

మొదటిపేజీ తరువాయి

గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పు కొచ్చారు. హైదరాబాద్‌లో ఇవా(సోమవారం) మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు- చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ఎ÷-లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు.అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## స్వప్రయతోజనాలకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

మొదటిపేజీ తరువాయి

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మాజీ ఐపిఎస్, బిఆర్ఎస్ నేత యూటర్న్ తీసుకున్నారు. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌పై ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌ను బీఆర్ఎస్ రాజకీయంగా వాడుకోలేదని ఇప్పుడు మాట మార్చారు. బీఆర్ఎస్‌కి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అప్పటి ఫిర్యాదుపై వాంగ్మూలం ఇవ్వమంటే , సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు- సిట్‌కి ఫిర్యాదు చేశారు. డార్క్ వెబ్‌సైట్‌లో టూల్స్ ఉపయోగించి ప్రైవేటు- వ్యక్తులతో ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు- ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్‌ను పావుగా వాడుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రవీణ్ కుమార్ విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో (చారణకు మాజీ పోలీస్ ఉన్నతాధికారి, బీఆర్ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం హాజరయ్యారు. విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని ప్రవీణ్ కుమార్‌కి సిట్ అధికారులు రెండు సార్లు నోటీ-సులు ఇచ్చిన విషయం తెలిసిందే. తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందని, ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతోందని గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ప్రవీణ్ కుమార్ ఈసీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు ఆధారంగానే సిట్ అధికారులు విచారణకు పిలిపించారు. ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు- సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా లేదా అనుకూలంగా ప్రవీణ్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడా అనేది చర్చనీయాంశంగా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్ తీసుకున్నారు. గతంలో బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని, కేసీఆర్ తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్టలో ఎఫ్ఐఆర్ నమోదైంది. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌పై ప్రవీణ్ కుమార్ నుంచి వాంగ్మూలం తీసుకున్నారు సిట్ అధికారులు. యాపిల్ మొబైల్‌కి అలర్ట్ మెసేజ్ రావడంతో గతంలో ఫిర్యాదు చేశానని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## సీఎం వద్దే విద్యాశాఖ ఉన్నా అలాంటి ఘటనలు జరగడమేంటి?

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రతివారం ఏదో ఒక ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ జరిగి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని.. విద్యాశాఖ సీఎం వద్దే ఉన్నా ఇలాంటి ఘటనలు జరగడమేంటని భాజపా నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై వస్తున్న వార్తలు కొన్నే ఉన్నాయని, బయటకు రాని సంఘటనలు చాలా ఉన్నాయని అన్నారు. రాష్ట్ర భాజపా కార్యాలయంలో మీడియాతో ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. "గత ప్రభుత్వం బెల్ట్ షాపులు లేకుండా చేస్తామని చెప్పింది. ఇప్పుడున్న ప్రభుత్వం కూడా అదే చెప్పింది కానీ.. ఎక్కడా మూసివేసిన దాఖలాలు లేవు. మద్యం అమ్మకాల ద్వారానే ఆదాయం సమకూర్చుకోవాలనే విధంగా గత ప్రభుత్వం వ్యవహరించింది.. ఈ ప్రభుత్వం దాన్నే కొనసాగిస్తోంది. గతం కంటే మూడు రెట్లు పెంచింది. మద్యం మత్తులో ప్రజలను ఉంచి 6 గ్యారంటీలను మర్చిపోయేలా చేయాలని చూస్తోంది. ఏ శాఖలో చూసినా అవినీతి విపరీతంగా పెరిగిపోయింది. కురుస్తున్న వర్షాలకు జీహెచ్ఎంసీ పరిధిలో మోకాలు లోతు నీళు నిలుస్తున్నాయి. పరిస్థితి మారట్లేదు.

# సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

మొదటిపేజీ తరువాయి

కొన్ని కుటు-ంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటు-ంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటు-న్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టు-కుంటు-న్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్‌గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార్ఖండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటు-ంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటు-ంబీకులు అంటు-న్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..?




కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటు-ంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు.అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటి-కై-నా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం జూలై 29 2025

# బోగస్ పెన్షన్ల తొలగింపు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఎన్పి

**బోగస్ పేరుతో అర్హుల పెన్షన్లు తొలగిస్తే ఉద్యమమే..!**
**నిజమైన లబ్ధిదారులపై అన్యాయం జరగితే ఊరుకోం**
**ఎన్పి ఆర్డీ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు హెచ్చరిక**

**కరపత్రం ప్రతినిధి /జులై/28/ షాద్ నగర్**
బోగస్ పెన్షన్ల తొలగింపుపై ప్రభుత్వ నిర్ణయాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) స్వాగతించింది. అయితే, అదే పేరుతో అర్హులైన లబ్ధిదారుల పెన్షన్లు కూడా రద్దు చేస్తే తీవ్ర నిరసనలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది.రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు సోమవారం విలేకరులతో మాట్లాడారు. చేయూత పెన్షన్ పునఃసమీక్షలో పేస్ రికగ్నిషన్‌ను తప్పనిసరి చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్రంగా బాధపడుతున్నారు. ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడం, అనారోగ్యం, ఉపాధి కోసం వలసలు వెళ్లిన లబ్ధిదారులు ఈ ప్రక్రియలో పాల్గొనలేకపోతున్నారు. దీని వల్ల నిష్కారణంగా వారి పెన్షన్లు నిలిపివేసే పరిస్థితి ఏర్పడుతోంని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 42.67 లక్షల మంది లబ్ధిదారులు పెన్షన్లు పొందుతున్నారు. వీరిలో 22.72 లక్షల మందికి పోస్టల్ ద్వారా, 19.95 లక్షల మందికి బ్యాంకు ద్వారా పెన్షన్లు పంపిణీ అవుతున్నాయి. ప్రభుత్వం ప్రతినెలా సుమారు రూ.1,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం ఖర్చు చేస్తోంది.ఇప్పటికే బ్యాంకు ద్వారా మూడు నెలలు డబ్బు డ్రా చేయని వారి పెన్షన్లు నిలిపివేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని వారు గుర్తు చేశారు. పేస్



రికగ్నిషన్ చేయలేకపోయిన అర్హుల పెన్షన్లు కూడా రద్దు చేస్తే తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అనారోగ్యం, వలసలు వంటి కారణాలతో రికగ్నిషన్‌కు హాజరు కాలేకపోయిన వారికి మినహాయింపులు ఇవ్వాలి. లేకపోతే ప్రత్యామ్నాయ పద్ధతులు చేపట్టాలి. అర్హులు బాధితులుగా మారే పరిస్థితి తలెత్తితే ఉవ్వెత్తున ఉద్యమ పోరాటం చేస్తామని జిల్లా కమిటీ స్పష్టం చేసింది

# ఆతి వేగంగా విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన కారు ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు...

**కరపత్రం ప్రతినిధి చేగుంట జులై 28**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ఎదురుగా మెదక్ చేగుంట రహదారిపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది, మెదక్ నుండి చేగుంట వెళ్తున్న ఎర్టిగా కారు రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన ఘటనలో కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి గాయాల పాలైన వారిని పోలీసులు మెదక్ ఆసుపత్రికి వైద్య చికిత్స కోసం 108 అంబులెన్స్ లో తరలించారు మృతుడు చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కర్రే జశ్వంత్ (18) మృతి చెందగా రుద్రారం గ్రామానికి చెందిన చాకలి రాము, వెల్దుర్తి మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన మత్తడి రమేష్ లకు గాయాల



కావడంతో ఆసుపత్రికి తరలించారు, మృతుడి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్



తెలిపారు,


# పెంజర్ల గ్రామంలో అక్కను చంపిన తమ్ముడు

**అనుమానం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు. గ్రామస్తులు హత్య కేసును దర్యాప్తు చేస్తున్న కొత్తూరు పోలీసులు**



**కరపత్రం ప్రతినిధి జులై/28**
షాద్ నగర్: రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన రాఘవేందర్ (42)కు ఇద్దరు సంతానం కూతురు రుచిత. మరియు కుమారుడు రోహిత్. అయితే విశ్వసనీయ సమాచారం ప్రకారం సోమవారం మధ్యాహ్నం రాఘవేందర్ ఒక్కగానొక్క కూతురు రుచిత తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మంచం పై చనిపోయి ఉన్నట్టు గమనించిన ఇరుగుపొరుగు వారు తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు వచ్చి చూసేసరికి రుచిత విగతజీవిగా మంచం పై పడిపోయి ఉన్నట్లు గమనించారు. వెంటనే కొత్తూరు పోలీసులకు సమాచారం అందించారు. అయితే తమ కుమారుడు రోహిత్ ఈ దారుణానికి పడపడినట్లు తల్లిదండ్రులు. గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న కొత్తూరు పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా రోహిత్ పరారీలో ఉన్నట్లు తెలిసింది. కేసు దర్యాప్తులో భాగంగా రోహిత్ ను వెతికి పట్టుకునే ప్రయత్నంలో ఉన్నట్టు పోలీసులు మీడియాకు సమాచారం అందించారు. దర్యాప్తులో భాగంగా పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు కొత్తూరు ఎస్సై తెలియజేశారు.

## అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు



**కరపత్రం ప్రతినిధి పరిగి**
పరిగి మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు లో ఇల్లు లేని నిరుపేదలైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు దోమ వరలక్ష్మి కి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్దిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం హర్హులు ఐన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా అమలు జరుగు తున్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన మాటకు కట్టుబడి పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడమే కాక నేడు ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడంతో లబ్దిదారులు ఎంతో సంతోషంతో ఉన్నారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ వన్ అధ్యక్షులు సిద్ధాంతి పార్థసారథి,పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయుబ్, కుడుముల వెంకటేష్, చిన్న నరసింహులు, ఆంజనేయులు,సుల్తాన్, వార్డ్ ఆఫీసర్లు, ఇందిరమ్మ ఇల్లా లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు వైర్లు పునర్ధించండి

**25 లక్షలతో విద్యుత్ సమస్యలకు మరమ్మతులు**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కేశంపేట, జులై 28 కరపత్రం ప్రతినిధి**
కేశంపేట మండల కేంద్రంలోని విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న అంతరాయాలను పరిష్కరించేందుకు రూ.25 లక్షల నిధులతో మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు గ్రామంలో దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన పాత విద్యుత్ లైన్లు తరచూ సమస్యలకు దారి తీస్తుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ మేరకు గ్రామ విద్యుత్ సమస్యను మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులతో కలిసి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్త స్తంభాలు, వైర్లు ఏర్పాటు చేయడానికీ, అలాగే విస్తరించిన ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు వేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయించారు.పాత సమస్యకు పరిష్కారం దొరకడంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ



వీరేశం,మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, ఎమ్మార్వో, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు...

# శ్రావణ మాస బోనాల పండుగ

**సికింద్రాబాద్ కరపత్రం ప్రతినిధి**



మేడిబావి లోని శ్రీ ముత్యాలమ్మ నల్ల పోచమ్మ ఆలయ చైర్మన్ కాలా ప్రకాష్ ఆధ్వర్యంలో శ్రావణ మాస బోనాల పండుగ ఘనంగా నిర్వహించామన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి బోనం సమర్పించి, అమ్మవారిని దర్శించుకున్నారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు, ఈ కార్యక్రమానికి ఆలయ సభ్యులు స్థానిక కార్పొరేటర్లు పలువురు ప్రముఖులు హాజరయ్యారు

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

**కరపత్రం ప్రతినిధి పరిగి:**



పరిగి మండల పరిధిలోని గడిసింగాపూర్ గ్రామానికి చెందిన మాసాని వెంకటయ్య కి 18,000 రూపాయల సీఎం సహాయక నిధి చెక్కును అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కూలి పనికి పోయి తిరిగి వచ్చే సమయంలో కాళ్లు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొంది గ్రామానికి వచ్చిన తర్వాత ఆసుపత్రి ఖర్చులను ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డి సహకారంతో మంజూరు చేయడం జరిగిందని అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ పార్టీలకు అతీతంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.సీఎం సహాయక నిధి చెక్కు నిరుపేదలకు వరం లాంటిది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.వెంకట్ రాములు, బి. మాణిక్యం, బి. శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మొగులయ్య,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణ రెడ్డి**



**కరపత్రం ప్రతినిధి పరిగి:**
అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పరిగి మండలం రాఘవపూర్ గ్రామంలో అర్హులైన ఎం.హైమావతి కి ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ అనంతరం ప్రొసీడింగ్స్ ను అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ వేమారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వ్యాపారులను ప్రోత్సహించేందుకు

**సికింద్రాబాద్ కరపత్రం ప్రతినిధి**



సికింద్రాబాద్ పద్మారావు నగర్ స్వరాజ్ కాంపౌండ్ ఫంక్షన్ హాల్ లో BBN ఎక్స్పో చైర్మన్ సముద్రాల వేణుగోపాల చారి ఆధ్వర్యంలో మహిళా వ్యాపారులను ప్రోత్సహించేందుకు BBN అనేది ముందుంటుంది అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది బ్రాహ్మణుల వ్యాపార అభివృద్ధికి కృషిచేస్తున్న సంస్థ. ఇది శిక్షణలు, వ్యాపార అవకాశాలు మరియు ఉత్పత్తులు/సేవల ప్రదర్శనకు వేదికలను కల్పిస్తుంది. ఈ ఎక్స్పోలో మహిళా వ్యాపారులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. అన్నారు ఈ కార్యక్రమానికి, BBN వాయిస్ చైర్మన్శ్రీ కె.వి.ఎన్.రావు, జనరల్ సెక్రెటరీ కె. వి. రామారావు, డైరెక్టర్, ఝాన్సీ వింగ్, BBN సరోజ పాల్గొన్నారు

# పలరం బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు

**సికింద్రాబాద్ కరపత్రం ప్రతినిధి**



చిలకలగూడలో నల్ల పోచమ్మ ఉప్పలమ్మ దేవాలయం అధ్యక్షులు శ్రీ నాగులూరి హనుమంతురావు ఆధ్వర్యంలో శ్రావణ మాస బోనాల పండుగ సందర్భంగా పలరం బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి భక్తులు బస్తి వాసులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ సీనియర్ లీడర్ నాగులూరి సాయిబాబా, మరియు బంధుమిత్రులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం జూలై 29 2025

# 204 పండ్ల మొక్కలను నాటిన సింగరేణి సి ఎండి ఎన్.బలరామ్

- ఈ మొక్కలతో కలిపి ఇప్పటి వరకు సీఎండి ఒక్కరే నాటిన మొక్కలు 19,775
- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి సీఎండి బలరామ్





**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

సింగరేణి సంస్థ చైర్మన్, ఎండి ఎన్ బలరామ్ సోమవారం కొత్తగూడెం బంగ్లోస్ ఏరియాలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా 204మొక్కలను స్వయంగా నాటారు. బలరాం 2019 జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవనాడు 108 మొక్కలు నాటి అప్పటినుండి తాను ఒక్కరే సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో మొక్కలు నాటుతూ వస్తున్నారు సోమవారం నాడు నాటిన మొక్కలతో కలిపి ఆయన ఇప్పటివరకు 19775 మొక్కలను నాటడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటే కార్యక్రమంలో కార్మికులను ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను కూడా భాగస్వామ్యులను చేయాలని పర్యావరణ పట్ల గల అభిమానంతోనే తాను మొక్కలు నాటుతూ వస్తున్నానని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ సంస్థల బాధ్యతగా భావించకూడదని ప్రతి ఒక్కరు తగువంతుగా కనీసం మూడు మొక్కలు నాటాలన్నారు. పండ్ల మొక్కలను పెంచడానికి ఎవరైనా ముందుకొస్తే వాటిని సింగరేణి సంస్థ ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సమీప గ్రామాలలో 2 కోట్ల 29 లక్షల పండ్ల మొక్కల్ని ప్రజలకు పంపిణీ చేశామని, సమీప గ్రామాల్లో ప్రజలు వీటిని పెంచుతూ ఫలాలను పొందుతున్నారని తెలిపారు. సింగరేణి సంస్థ ఇప్పటికి ఐదు కోట్ల 47 లక్షల మొక్కలను 15,231 హెక్టార్లు నాటి వాటి బోనాలుగా పెంచుతుందని తెలియజేశారు. భావితరాల వారికి మనం ఆస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని, మొక్కలు పెంచితే అవి వారికి ఆస్తులు కన్నా గొప్పదైన పచ్చని వాతావరణం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కే.వెంకటేశ్వర్లు, జిఎం సిపిపి ఏ.మనోహర్, జిఎం ఎన్విరాన్మెంట్ బి.సైదులు, వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు ఎన్.రాధాకృష్ణ, రవికుమార్, ఎలీషా, డి.శ్రీనివాసరావు, జీవి కిరణ్ కుమార్, సిహెచ్ లక్ష్మీనారాయణ, డి.వెంకటేశ్వర్లు, మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎదుట కాంగ్రెస్ ఎంపీల నిరసన




- ఎస్ఐఆర్ ప్రక్రియపై తీవ్ర విమర్శలు

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

న్యూఢిల్లీలో పార్లమెంట్ ప్రాంగణం సోమవారం ఒక్కసారిగా ఉరుకులు పరుగులతో మార్మోగింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ నేతృత్వంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఇతర కాంగ్రెస్ ఎంపీలతో కలిసి స్పెషల్ ఐడెంటిఫికేషన్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తీవ్ర నిరసన తెలిపారు. ప్రజల అభిప్రాయం లేకుండా, ఎన్నికల తర్వాత ఓటర్లను మత, కుల ప్రాతిపదికన వడపోసే ఈ ప్రయత్నాన్ని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే కుట్రగా ఎంపీ వంశీకృష్ణ పార్లమెంట్ ముందు స్పష్టం చేశారు. ఇది ఓటర్లను వర్గీకరించే, ఎన్నుకున్న ప్రభుత్వాన్ని డీలా చేసే కుట్రనీ, ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం బహిరంగంగా పోరాడతామన్నారు. ప్రియాంక గాంధీ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఓటర్లను తీసేయడం కాదు... వారి గొంతుకను వినడమే ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ నిరసన కార్యక్రమం దాదాపు గంటపాటు సాగింది.

## మృదురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పిఎంకె ఫౌండేషన్ అధ్యక్షులు పల్లె ప్రభాకర్ గౌడ్






**కరపత్రం ప్రతినిధి వీణవంక జులై 28**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చేవూరి మొగిలి పద్మల కూతురు అనిత ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి భర్త కూతురు ఉన్నారు నిరుపేదలకు అనాధలకు అండగా ఉంటూ సేవలు అందించడంతోపాటు వైద్య సేవలు అందిస్తున్న పిఎంకె ఫౌండేషన్ ఈ విషయాన్ని తెలుసుకొని వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి భర్త ముత్యం అశోక్ స్వగ్రామమైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం నాగూర్లపల్లి గ్రామంలో మృతురాలి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎంకే ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన చోటే శిశువులకు ఆధార్!



చిన్నారులకు ఆధార్ తీసుకోవడానికి తల్లిదండ్రులు పడే కష్టాలకు స్వస్తి పలికేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పుట్టిన వెంటనే శిశువులకు ఆధార్ జారీ చేయాలని నిర్ణయించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రత్యేకంగా శిశు ఆధార్ సేవా కేంద్రాలు ప్రారంభించింది. జనన ధ్రువపత్రం, వేలిముద్రలు తీసుకుని అక్కడికక్కడే ఆధార్ కార్డు జారీ చేస్తారు.

## ఆగస్టు 1న టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు


**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 28:**




టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆగస్టు 1వ తేదీన నిర్వహించనున్నారు. అధ్యక్ష పదవి పోటీలో రెడ్డి రాజ్ కుమార్, ఎండీ జాఫర్ పోటీ పడుతున్నారు. ఇప్పటికే వీరు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నెల 31వ తేదీ వరకు ప్రచారాన్ని కొనసాగించనున్నారు. ఆగస్టు 1న ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఓట్ల లెక్కింపు చేయనున్నారు. యూనియన్ లో ప్రాథమిక సభ్యత్వం కలిగి ఉన్న వారు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

## అమెరికాలో మృతిచెందిన పెరక ప్రకాష్

- ఆయన పార్థివ దేహాన్ని ఖనికి తీసుకువచ్చేందుకు హరీష్ కృషి
- తానా ప్రతినిధులతో, తన మిత్రులతో సంప్రదింపులు




**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖనికి చెందిన పెరక ప్రకాష్ ఇటీవలే అమెరికాలోని ఆస్టిన్ నగరంలో మృతిచెందారు. రామగుండం నియోజకవర్గ నాయకులు, మృతుని బంధువులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు హరీష్ రెడ్డికి విషయాన్ని తెలిపారు. వెంటనే స్పందించి ప్రకాష్ పార్థివదేహాన్ని గోదావరిఖనికి తీసుకొచ్చే విషయంలో వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆస్టిన్ లోని తానా ప్రతినిధులతో, అలాగే తన మిత్రులతో మాట్లాడి పంపించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పెరక ప్రకాష్ ఆత్మకు శాంతి చేకూరాలని హరీష్ రెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను కలిసిన సీఐపీఈటీ ప్రతినిధి



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్ ఇంజనీరింగ్, టెక్నాలజీ (సీఐపీఈటీ) ప్రతినిధి ధర్మరాజు, ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతను సోమవారం కలిశారు. సమావేశంలో ధర్మరాజు సీఐపీఈటీ అందించే శిక్షణ-కమ్-ప్లేస్‌మెంట్ అవకాశాన్ని వివరించారు. దీనిని ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల నుండి నిరుద్యోగ యువత ప్రయోజనం కోసం ఎన్టీపీసీ రామగుండం స్పాన్సర్ చేస్తోంది. స్థానిక యువతను సమీకరించడానికి ప్రయత్నాలు చేయాలని ఆదేశించారు. మెషిన్ ఆపరేటర్లు, ప్లాస్టిక్ మోల్డింగ్ ప్రొఫెషనల్స్ గా అర్హత కలిగిన అభ్యర్థులకు 100 శాతం ప్లేస్‌మెంట్‌ను హామీ ఇచ్చారు. అర్హత ఉన్న అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు 9441247207 నంబర్‌లో ధర్మరాజును సంప్రదించాలని సూచించారు. స్థానిక యువతకు ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధంగా ఉండండి.

- బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయండి..
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి.....



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జులై 28**

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, మండలంలోని నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున కొత్తపల్లి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్య కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ విజయం కొరకు నాయకులు , కార్యకర్తలు తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగాలన్నారు. ఎన్నికల కోసం బూత్ కమిటీని సన్నద్ధం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను , మోడీ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం గంగా డి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట తిరుపతి, శక్తి కేంద్ర ఇన్చార్జులు కడార్ల రతన్ కుమార్, వేముల అనిల్ కుమార్, కోమటిరెడ్డి అంజన్ కుమార్, సోమినేని కర్ణాకర్ ,గుడిసెల రంజిత్ కుమార్ ,పో ర్తి అనిల్ కుమార్, బోనాల నరేష్ ,కడారి శ్రీనివాస్ ,బోయిని మహేందర్, కట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వినియోగదారులకు నాణ్యమైన, పాలు పాల పదార్థాలను అందుబాటులో ఉంచడమే నాగార్జున మిల్క్ డెయిరీ లక్ష్యం...

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జూలై 28**

- నాణ్యతకు నమ్మకానికి మారుపేరు నాగార్జున డెయిరీ పాల ఉత్పత్తులు..
- కరీంనగర్ పట్టణం లో నాగార్జున మిల్క్ పార్లర్ ప్రారంభోత్సవం..
- ప్రారంభించిన మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు మాట్లాడుతూ




నాగార్జున మిల్క్ పార్లర్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కలిపించే విషయంలో ,నాగార్జున మిల్క్ డైరీ యాజమాన్యం ను అభినందించారు. :అందరికీ అందుబాటులో నాగార్జున డైరీ పాల ఉత్పత్తులు ,నమ్మకానికి నాణ్యతకు మారుపేరుగా నాగార్జున మిల్క్ డెయిరీ పాల ఉత్పత్తులు నిలుస్తున్నాయని,వినియోగదారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులను విక్రయించడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని నాగార్జున మిల్క్ డెయిరీ లిఎండీ పుల్లూరి ప్రభాకర్ రావు లి తెలిపారు. ఇందులో లిపార్లర్ యజమాని నల్లగొండ సత్తయ్య. మార్కెటింగ్ విభాగం నుండీ నాగార్జున మిల్క్ డైరీ సేల్స్ మేనేజర్ పరుశురాం & మార్కెటింగ్ సిబ్బంది సుమన్ నేత, రాచకొండ అనిల్, శేఖర్, వం౦ & నాగార్జున మిల్క్ ఎజెంట్లు పాల్గొన్నారు...